క్లుప్తంగా

సీఐ ఉపేందర్‌కు సత్కారం


సీఐ ఉపేందర్‌ను సత్కరిస్తున్న జంగయ్య

ఆమనగల్లు: ఆమనగల్లు సీఐ జాల ఉపేందర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య సత్కరించారు. మంగళవారం సీఐ ఉపేందర్ జన్మదిన సందర్భంగా ఆమనగల్లు పోలీసు స్టేషన్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా పలువురు నాయకులు కలిశారు. ఆయనకు గౌతమబుద్ధుడి ప్రతిమను బహూకరించిన వస్పుల జంగయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు కంబాల పరమేశ్, నాయకులు వీరయ్య, రఘురాములు, రమేశ్, వర్కాల శ్రీనివాస్, సుధాకర్ ఉన్నారు.

వైద్య శిబిరానికి స్పందన


మందులు పంపిణీ చేస్తున్న వెంకటేశ్, వైద్యులు

కడ్తాల్: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్ ప్రారంభించారు. డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో 268 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీశైలం, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, నాయకులు నర్సింహ, రవి, శాంతి, పంతూ, బాబా, శంకర్, జగన్, శ్రీను, మహేశ్, రాజు, మోహన్, పాపయ్య, ఫకీరా, తిరుపతి, సాయి, శేఖర్, రమేశ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ శ్యాంసుందర్‌ను వారు కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. కాలనీలో మురుగు కాలువలు నిర్మించాలని, సీసీ రోడ్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కుమార్, బ్రహ్మం, నాగరాజు, గిరి, సైదులు, రాజు, శ్రీను, శివ, నరేశ్, రాజు, లక్ష్మణ్ ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి: మాజీ ఎంపీపీ

తలకొండపల్లి: తరగతి గదిలో దేశ భవిష్యత్ ఉంటుందని, పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెల్జాల్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పదవ తరగతి విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీల, ఉపాధ్యాయురాలు హెచ్‌ఎం లీల, సుజాత, అనిత, విజయ, శోభ, గీతాంజలి, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

యాచారం: ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ అన్నారు. మండల పరిధిలోని మల్కీజ్‌గూడ గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో మంగళవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు శారద, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాషా, గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బయ్య, మాజీ సర్పంచ్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి పరిశీలించారు. విఠాయిపల్లి గ్రామంలో కౌన్సిలర్ సుజాత రాములు ఆధ్వర్యంలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్యతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సబావత్ రాములు, జగదీశ్వర్, నర్సింహ, వెంకట్‌రెడ్డి, సత్యం, మల్లేశ్, గన్యా, అనిల్, రమేశ్, మల్యా, రంగన్న, గోపి, శ్రీరాం, శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అన్నప్రాసన

తలకొండపల్లి: రాష్ట్రంలో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సంపూర్ణ ఆరోగ్య దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెల్జాల్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, కార్యదర్శి శరత్, అంగన్‌వాడీ టీచర్ నస్రీన్‌బేగం, వసంతలక్ష్మి, యాదయ్య, శ్రీశైలం, రవి, మహిళలు పాల్గొన్నారు.

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

- నిరుపయోగంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలు
- శివార్లలో ఏర్పాటు చేయడంతో ఆసక్తి చూపని యువత
- 10 గ్రామాల్లో ఇంకా ప్రారంభమేకాని పనులు



అయ్యవారిగూడెం శివారులో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం

యాచారం: గ్రామీణ క్రీడాకారులు ఆసక్తి కలిగిన క్రీడల్లో శిక్షణ పొందడానికి బీఆర్‌ఎస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఏ గ్రామంలోని క్రీడాకారులు ఆయా గ్రామాల్లోనే పలు క్రీడల్లో శిక్షణ, నైపుణ్యం పొందడానికి ఈజీఎస్ నిధుల ద్వారా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ లక్ష్యం ఉన్నతంగా ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్ల క్రీడా ప్రాంగణాల నిర్మాణం పూర్తికావడంలేదు. వివరాల్లోకి వెళ్తే.. యాచారం మండలంలోని 24 గ్రామాలు, 13 అనుబంధ గ్రామాల్లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాది కిందటే తెలంగాణ క్రీడా ప్రాంగణాలను నిర్మించి ప్రారంభించాలని సర్కార్ నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ స్థలాల్లేక, ఉన్న చోట్ల రాళ్లు, రప్పలు, గుట్టల భూములు ఉండటంతో అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. స్థలాల కొరత వల్ల అప్పటి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఏర్పాటయ్యే హెచ్‌ఎండీఏ, డీటీసీపీ వెంచర్లల్లోని గ్రామ పంచాయతీల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసిన పది శాతం భూమిలో కొన్నిచోట్ల తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అయ్యవారిగూడెం, కుర్మిద్ద, మొండిగౌరెల్లి, మాల్, గునుగల్ తదితర గ్రామాల్లో రూ.లక్షలాది విలువ జేసే హెచ్‌ఎండీఏ, డీటీసీపీ వెంచర్లల్లోని స్థలాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

సౌకర్యాలు కల్పించడంలో విఫలం ..

యాచారం మండలంలోని పలు గ్రామాల్లో రూ.లక్షలాది విలువ జేసే వెంచర్లల్లోని విలువైన స్థలాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన అధికారులు సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. కొన్ని గ్రామాల్లో గ్రామాలకు కిలోమీటరు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంచర్లల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం వల్ల యువత అక్కడికి వెళ్లడానికి ఆసక్తి చూపడంలేదు. అధికారులు కూడ రూ.లక్షలాది నిధులు ఖర్చు చేసి కేవలం ఆకట్టుకునే విధంగా బోర్డులు ఏర్పాటు చేసారే గాని యువతకు కావాల్సిన క్రీడా సామగ్రి, తాగునీటి సౌకర్యాం, నీడ సౌకర్యాం కల్పించడం లేదు. క్రీడా ప్రాంగణాలు నిర్మించడమే కాని అక్కడికి వెళ్లి యువత శిక్షణ పొందేలా చైతన్యం, అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టడం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఈజీఎస్ నిధులు ఖర్చు చేసి క్రీడా ప్రాంగణాలు నిర్మించి, యువతకు కావాల్సిన క్రీడా సమాగ్రిని సమకూర్చాలని నింబంధన ఉన్నప్పటికీ ఎవ్వరూ పాటించడంలేదు.

ఇంకా 10 గ్రామాల్లో ..

మండలంలోని దాదాపు 5 గ్రామ పంచాయతీల్లో, 5 అనుబంధ గ్రామాల్లో ఇప్పటివరకు క్రీడా ప్రాంగణాలను ప్రారంభించలేదు. ఈ పది గ్రామాల్లో స్థలాల్లేకపోవడంతో నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు నిర్మించలేదు. ఈ మూడు గ్రామాల్లోని భూమి మొత్తం ఫార్మాసిటీకి సేకరించడంతో స్థలాల కొరత ఏర్పడింది. నందివనపర్తి గ్రామ పరిధిలోని బొల్లిగుట్ట తండా, నీలి పోచమ్మతండా, కొమ్మోనిబాయి, కేసీతండాలోని ఒక అనుబంధ తండాలో యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక అనుబంధ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించలేదు. ధర్మన్నగూడెం, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో రాళ్ల భూములు కేటాయించడంతో క్రీడా ప్రాంగణాలు నిర్మించలేదు. అధిక ఖర్చుతో కూడుకోవడంతో పంచాయతీలో నిధుల్లేక అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తిచూపడం లేదు.

పక్షం రోజుల్లో నిర్మిస్తాం



యాచారం మండలంలోని ఇంకా 10 చోట్ల క్రీడా ప్రాంగణాలను నిర్మించాల్సి ఉంది. నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి గ్రామాల్లో ఫార్మాసిటీకి ప్రభుత్వ భూములు తీసుకోవడంతో స్థలం లేదు. మిగితా 7 గ్రామాలు, అనుబంధ గ్రామాల్లో వారం నుంచి పక్షం రోజుల్లో అనువైన స్థలాలను ఎంపిక చేసి క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తాం. క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి.

– విజయలక్ష్మి, ఎంపీడీఓ, యాచారం

అవిశ్వాసానికి సరిపోని కోరం

- 13 మందికి గాను 8 మంది మాత్రమే హాజరు
- కమిటీ యథాతథంగా కొనసాగుతుందన్న అధికారులు

మంచాల: ఊహించినట్లుగానే అందరూ అనుకున్నదే జరిగింది. మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టటానికి కోరం సరిపోలేదు. సహకార సంఘం కార్యాలయంలో అవిశ్వాస తీర్మానానికి సంబంధించి మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 13 మంది డైరెక్టర్లకు గాను కేవలం ఎనిమిదిమంది మాత్రమే హాజరయ్యారు.నిబంధనల ప్రకారం తొమ్మిది మంది డైరెక్టర్లు హాజరైతేనే అవిశ్వాసం ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అధికారులు వేచి చూశారు. కేవలం ఎనిమిది మంది మాత్రమే సభకు హాజరయ్యారు. చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్యతో పాటు ముగ్గురు డైరెక్టర్లు రవి, సత్యనారాయణ, పద్మ సమావేశానికి గైర్హాజరయ్యారు. కోరం లేకపోవడంతో అవిశ్వాస తీర్మానాన్ని స్వీకరించలేదని అధికారులు తెలిపారు. పాలకవర్గం యథాతథంగా కొనసాగవచ్చని అధికారులు తెలిపారు. అయితే మంచాల సహకార సంఘం కార్యాలయంలో జరిగిన అవినీతిపై అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన డైరెక్టర్లు హన్మంత్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటేష్, రమేష్, వేణుగోపాల్ రావు, జనార్దన్‌రెడ్డి, అరుణమ్మ, మణెమ్మ డిమాండ్ చేశారు. సమావేశానికి డీసీఓ ధాత్రిదేవి, డీసీఏఓ రాజేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శారదమ్మ, సీఈఓ శ్రీనివాస్, క్యాషియర్ రమేష్ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న సహకార సంఘం డైరెక్టర్లు

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కొత్తకుంటతండా పరిధిలోని మంగళికుంటతండాలో మంగళవారం హనుమాన్ ఆలయ నిర్మాణ పనులను ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు ప్రారంభించారు. గత నెలలో మంగళికుంటతండాలో ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి పర్యటించిన సమయంలో ఆలయ నిర్మాణానికి సహకరించాలని తండావాసులు కోరారు. అప్పుడు వారికి ఇచ్చిన హామీ మేరకు మంగళవారం ఆలయ నిర్మాణ పనులను ఫౌండేషన్ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, పత్య, గోర్య, బాలు, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ఉన్నత శిఖరాలు చేరుకోవాలి


వీడ్కోలు పార్టీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్మినేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ తెలిపారు. ఎల్మినేడు పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రమ్య, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఎన్నిక

కడ్తాల్: దళితుల హక్కులతో పాటు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, శివ, నందు, కోశాధికారిగా రాజు, సుధాకర్, ఉపాధ్యక్షులుగా రామ్, శివకుమార్, సహాయ కార్యదర్శిగా రాజ్‌కుమార్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా రవితేజ, సలహాదారులుగా రాజు, కార్యవర్గ సభ్యులుగా గణేశ్, వంశీ, సాయికుమార్, మధు,మల్లేశ్,శ్రీరాం, కరుణాకర్, ప్రవీన్ తదితరులను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు పవన్ పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు
- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ఆమనగల్లు: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఆమనగల్లు పట్టణంలో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. పరీక్షలు ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షల కోసం ఆమనగల్లు పట్టణంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆమనగల్లు, కడ్తాల మండలాలల్లోని నాలుగు జూనియర్ కళాశాలల విద్యార్థులు ఆమనగల్లు పట్టణంలో ప్రమీళమ్మ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నారు. కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయా కేంద్రాల డిపార్ట్‌మెంటల్ అధికారులు ఆంజనేయులు, వెంకటయ్య తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంటముందుగా చేరుకోవాలని వారు కోరారు.

ఎనిమిది పరీక్షా కేంద్రాలు..

ఇబ్రహీంపట్నం: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఇబ్రహీంపట్నంలో 8 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఏర్పాటు చేశారు. నల్లకంచె గురుకుల బాలికల, స్థానిక గురుకుల బాలుర, ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్ మైనార్టీ రెసిడెన్షియల్, కార్తికేయ, వసుంధర, విద్యాంజలి, వివేకానంద కాలేజీల్లో ఈ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

సౌకర్యాలు కల్పించండి..

కడ్తాల్: ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యంతో పాటు, ఆరోగ్య సిబ్బందిని ఉంచాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా సోహెల్, డీఈఓగా కార్తీక్, డిప్యూటీ డీఈఓగా మహావీర్, ఎంఈఓగా ఫసియుద్దీన్, ప్రధానోపాధ్యాయునిగా విశాల్ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, రామస్వామి, మహేశ్, లీలావతి, జ్యోతి, వనిత తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు

గ్రామాల్లో వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీలు

యాచారం: క్షయ వ్యాధి పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని సకాలంలో గుర్తించి అవసరమైన చికిత్స పొంది కావాల్సిన మందులు వాడితే నయం అయ్యే అవకాశం ఉందని యాచారం పీహెచ్‌సీ వైద్యాధికారి లలిత అన్నారు. క్షయ వ్యాధి నిర్మూళనపై అవగాహన కల్పించేందుకు గాను మంగళవారం యాచారం పీహెచ్‌సీ సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లలిత మాట్లాడుతూ... క్షయ వ్యాధి అంటే ప్రాణాలు పోతాయనే భయం పోవాలని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాల్లో రెండు వారాల పాటు దగ్గు ఉండటం, తీవ్ర జ్వరం, రాత్రిపూట చమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటివి కనిపిస్తాయని అన్నారు. వెంటనే సమీపంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని సూచించారు. క్షయ వ్యాధి చికిత్స పూర్తయ్యే వరకు ప్రభుత్వం నుంచి ప్రతి నెల రూ. 500 పోషణ భత్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ, శివమాలిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి..

ఇబ్రహీంపట్నం: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని దండుమైలారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు పున్నం అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ గ్రామంలో మంగళవారం క్షయ వ్యాధి నిర్మూళనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రిపూట జ్వరం, చెమటలు పట్టడం తదితర లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు నెలకు రూ.500 నగదు, ఉచిత మందులు, పౌష్టికాహారం ప్రభుత్వ పరంగా అందుతాయని తెలిపారు. వ్యాధి సోకినవారు భయాందోళనకు గురికాకండా చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత, సీహెచ్‌ఓ గోపాల్‌రెడ్డి, టీబీహెచ్‌వీ జ్యోతి, సూపర్‌వైజర్ జయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ఆమనగల్లు: టీబీ రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్న జెడ్పీటీసీ అనురాధ

మందులతో టీబీ నయమవుతుంది..

ఆమనగల్లు: సరైన మందులు వాడటం వల్ల టీబీ పూర్తిగా నయమవుతుందని జెడ్పీటీసీ అనురాధ చెప్పారు ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో టీబీ రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దాతలు అందించిన పౌష్టికాహారాన్ని టీబీ రోగులకు అనురాధ పంపిణీ చేశారు. మందులు విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, మున్సిపాలిటీ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, టీఆర్‌ఎస్ నాయకులు ఖలీల్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామానికి చెందిన రవి గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ సులోచన సాయిలు, రేఖ్యా తండా సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు బాలరాజు పరామర్శించారు. బాధిత కుటుంబానికి సర్పంచ్ సులోచన సాయిలు రూ.7 వేలు, నాయకులు పచ్చిపాల బాల్‌రాజ్ రూ.5 వేలు సాయం అందించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ గణేశ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి..

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాదారం గ్రామానికి చెందిన ఎర్రమల్ల రవి సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహానికి మంగళవారం వైఎస్సార్‌టీపీ నాయకులు నివాళి అర్పించారు. పార్టీ కల్వకుర్తి నియోజవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి, మండల వైఎస్సార్‌టీపీ నాయకులు నరేశ్‌గౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు.

ఇంటి నిర్మాణానికి మెటీరియల్ అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన నిరుపేద వీరేశ్ ఇంటి నిర్మాణానికి జెడ్పీటీసీ వెంకటేశ్ చేయూతనందించారు. మంగళవారం ట్రస్టు సభ్యులచే ఇటుక, సిమెంట్, స్టీల్, తదితర మెటీరియల్‌ను వీరేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు.. పర్వతాలు, మధు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను నిలిపివేయండి

ఇబ్రహీంపట్నం రూరల్: అక్రమ కట్టడాలను నిలిపివేయించాలని ఆదిబట్ల పట్టణ ప్రజలు మంగళవారం మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. టీసీఎస్ వద్ద ఎలాంటి అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే వాటని నిలిపివేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకులు రజినీకాంత్‌గౌడ్, పల్లె సాయిబాబాగౌడ్, శ్రీశైలం, బీరప్ప, నరేందర్‌గౌడ్, నర్సింహ, బాబు, శంకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎస్‌ఐ వెంకటనారాయణ

యాచారం: ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యాచారం ఎస్‌ఐ వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరాస్తా వద్ద మంగళవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. పలు వాహనాదారుల లైసెన్స్‌లు తనిఖీలు చేశారు. లైసెన్స్‌లు లేకుండా, పరిమితికి మంచి ప్రయాణికులను ఎక్కించుకుని అతివేగంతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాగర్ రోడ్డుపై ప్రతి నిత్యం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తామని నింబంధనలు అతిక్రమించి ప్రయాణిస్తే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పలువురు వాహనాదారులకు జరిమనాలు విధించారు.

వనభోజనాలకు ఉప్పరిగూడ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఉప్పరిగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం వనభోజనాలకు వెళ్లారు. గ్రామంలోని ఓ పార్కులోకి వెళ్లి చక్కటి విందు భోజనం ఆరగించి ఉల్లాసంగా గడిపారు. ప్రధానోపాధ్యాయులు నారయణ రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు వర్కాల పరమేష్ ఆధ్వర్యంలో ఉల్లాసంగా గడిపారు. పంచాయతీ కార్యదర్శి రుషిక, ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్యామల, రోజా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో విద్యార్థులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: గ్రామాలు, తండాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామ పంచాయతీలో జెడ్పీ నిధులు రూ.5లక్షలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ ప్రియారమేశ్‌తో కలిసి జెడ్పీటీసీ భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు వీరయ్య, నాయకులు నర్సింహ, సాయిలు, బాబా, జగన్, శంకర్, రమేశ్‌నాయక్, శంకర్‌నాయక్, శ్రీను ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, జిల్లా రైతుబంధు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదయ్య, భారతమ్మ, నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ వినోద్, వార్డుసభ్యులు సౌజన్య, రాజునాయక్, నర్సింహ, శ్రీను, జంగయ్య తదితరులు ఉన్నారు.